బీఆర్‌ఏవోయూకే అధిక దరఖాస్తులు

- **10 వీసీ పోస్టులకు 1,382 అప్లికేషన్లు**

హైదరాబాద్, ఫిబ్రవరి 13 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలోని పలు యూనివర్సిటీల వైస్‌చాన్స్‌లర్ పోస్టులకు భారీగా దరఖాస్తులొచ్చాయి. సోమవారం గడువు ముగిసే సమయానికి 1,382 దరఖాస్తులొచ్చాయి. మొత్తం 312 మంది ఆచార్యులు 10 వీసీ పోస్టులకు పోటీపడుతున్నారు. వీరిలో కొందరు రెండు అంతకుపైగా వర్సిటీల వీసీ పోస్టుల రేసులో ఉన్నారు. 10 వర్సిటీల్లో బీఆర్ అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ(బీఆర్‌ఏవోయూ) వీసీకి అత్యధికంగా 208 దరఖాస్తులొచ్చాయి. ఆతర్వాత ఓయూ వీసీ పోస్టుకు 193 మంది ఆచార్యులు దరఖాస్తులిచ్చారు. జేఎన్టీయూహెచ్‌కు 106 దరఖాస్తులే వచ్చాయి. పాలమూరు, శాతవాహన, ఎంజీ వర్సిటీల కన్నా కాకతీయ, జేఎన్టీయూహెచ్‌లకు తక్కువ దరఖాస్తులొచ్చాయి. వీసీల నియామక ఉత్తర్వులు మేలో వచ్చే అవకాశం ఉన్నది.

వర్సిటీల వారీగా దరఖాస్తులు

వర్సిటీ	దరఖాస్తులు
బీఆర్‌ఏవోయూ	208
ఉస్మానియా	193
పాలమూరు	159
శాతవాహన	158
మహాత్మాగాంధీ	157
కాకతీయ	149
తెలంగాణ	135
జేఎన్టీయూహెచ్	106
తెలుగు వర్సిటీ	66
జేఎన్ఎఫ్‌ఏయూ	51
మొత్తం	1,382

జేఈఈ ఫలితాల్లో తెలంగాణ జయకేతనం

- ఏడుగురు రాష్ట్ర విద్యార్థులకు వంద పర్సంటైల్
- జాతీయంగా 23 మంది విద్యార్థుల విజయభేరి
- సత్తా చాటిన అథ్లెట్ శ్రీ యశాష్ మోహన్ కల్లూరి
- జేఈఈ మెయిన్-1 ఫలితాలు వెల్లడి

హైదరాబాద్, ఫిబ్రవరి 13 (నమస్తే తెలంగాణ) : జేఈఈ మెయిన్ -1 ఫలితాల్లో తెలంగాణ విద్యార్థులు జయకేతనం ఎగురవేశారు. ఏడుగురు విద్యార్థులు వంద పర్సంటైల్ సాధించి సత్తా చాటారు. మరీ దేశవ్యాప్తంగా 23 మంది విద్యార్థులు మాత్రమే వంద పర్సంటైల్ సాధించారు. వీరిలో ఏడుగురు రాష్ట్రానికి చెందిన వారే ఉన్నారు. మంగళవారం తెల్లవారుజామున జేఈఈ పేపర్-1 ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) విడుదల చేసింది. ఈ ఫలితాల్లో తెలంగాణ నుంచి రిషి శేఖర్ శుక్లా, రోహన్ సాయి పబ్బా, ముత్తవరపు అనూప్, హుండేకర్ విదిత్, వెంకటసాయి తేజ మదినేని, శ్రీయశష్ మోహన్ కల్లూరి, తవ్వ దినేశ్ రెడ్డిలు 100 పర్సంటైల్‌తో అద్భుత ప్రతిభ కనబరిచారు. తెలంగాణ తర్వాత అత్యధికంగా ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్ర నుంచి ముగ్గురి చొప్పున, హర్యానా, ఢిల్లీ నుంచి ఇద్దరు చొప్పున, గుజరాత్, కర్ణాటక, తమిళనాడు నుంచి ఒక్కరు చొప్పున వందకు వంద శాతం మార్కులు సాధించారు. అయితే, వీరికి ర్యాంకులు మాత్రం భిన్నంగా ఉంటాయని ఎన్‌టీఏ తెలిపింది. దీంతో వీరందరికీ మొదటి ర్యాంకు రాదని పేర్కొన్నది. దేశవ్యాప్తంగా ఐఐటీలు, ఎన్ఐటీలు సహా ఇతర ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లోని ఇంజినీరింగ్ కోర్సుల్లో 11.70 లక్షల మంది విద్యార్థులు జేఈఈ మెయిన్ పరీక్ష రాశారు. కాగా, జేఈఈలో ఒకే విడతలో రాష్ట్రం నుంచి ఇంత మంది 100 పర్సంటైల్ సాధించడం ఇదే మొదటిసారి. అయితే 100 పర్సంటైల్ సాధించిన శ్రీయశష్ మోహన్ కల్లూరి జాతీయ అథ్లెట్ కావడం విశేషం. జేఈఈ పరీక్షకు మూడు వారాల ముందు రాయపూర్‌లో జరిగిన జాతీయ సబ్ జూనియర్ నేషనల్ చాంపియన్‌షిప్ పోటీల్లో శ్రీయశష్ మోహన్ కల్లూరి పాల్గొన్నారు. అయితే జేఈఈ పరీక్షల కారణంగా చైన్నైలో జరిగిన ఫైనల్ పోటీలకు హాజరుకాలేదు. ఇటు చదువుల్లోనూ... ఇటు ఆటల్లోనూ శ్రీయశష్ మోహన్ కల్లూరి మేటిగా నిలిచి తన ప్రత్యేకతను చాటుకొన్నారు.

క్యాటగిరీ ర్యాంకుల్లోనూ..

జనరల్ క్యాటగిరీ, రిజర్వేషన్ క్యాటగిరీ ర్యాంకుల్లోనూ తెలంగాణ విద్యార్థులు సత్తాచాటారు. పీడబ్ల్యూడీ ఆలిండియా టాపర్‌గా రాష్ట్రానికి చెందిన చుంచికల శ్రీచరణ్, ఈడబ్ల్యూఎస్ జనరల్ టాపర్లుగా శ్రీసూర్య వర్మ దాట్ల, దొరిసాల శ్రీనివాస్‌రెడ్డి, ఎస్టీ టాపర్‌గా జగన్నాథం మోహిత్‌లు టాపర్లుగా నిలిచారు. జనవరి 27 నుంచి ఫిబ్రవరి 1 వరకు జేఈఈ మెయిన్ బీటెక్ పరీక్షలను నిర్వహించగా, ఆయా ఫలితాలను ఎన్టీఏ విడుదల చేసింది. తొలి విడతలో రాసిన వారు రెండో విడత జేఈఈకి హాజరుకావొచ్చు. ఆ తర్వాత రెండింటి ఫలితాల్లో ఉత్తమ స్కోర్‌ను పరిగణనలోకి తీసుకొంటారు.

స్టేట్ టాపర్స్ వారి మాటల్లో...

కంప్యూటర్ సైన్స్‌లో రిసెర్చ్ చేస్తా

అడ్వాన్స్‌డ్‌లో మంచి ర్యాంకు సాధించి.. ఐఐటీ బాంబేలో సీఎస్‌ఈ కోర్సులో చేరుతా. చదువు పూర్తయ్యాక కంప్యూటర్ సైన్స్‌లో రిసెర్చ్ చేస్తా. అమ్మానాన్న ఇద్దరు ఇస్రో సైంటిస్ట్‌లు. కానీ అమ్మ మా చదువుల కోసం ఉద్యోగం వదిలిపెట్టింది. సబ్జెక్టుకు మూడు గంటల చొప్పున రోజుకు 9 గంటలు మాత్రమే ప్రిపరేయ్యా. నా విజయానికి ఆకాశ్ ఫ్యాకల్టీ ఎంతో కృషి చేసింది. *—రిషి శేఖర్ శుక్లా*

ఫిజిక్స్‌లో రిసెర్చ్ చేస్తా

నాన్న కిరణ్ చంద్ర సాఫ్ట్‌వేర్ కంపెనీలో భాగస్వామిగా ఉన్నారు. నేను ఆర్చరీ క్రీడాకారుడ్ని. అథ్లెట్‌గా ఖేలో వరుసగా మూడేండ్లు తెలంగాణ నుంచి ప్రాతినిధ్యం వహించా. జేఈఈలో మంచి ర్యాంకు సాధించడం సంతోషాన్నిచ్చింది. చదువుల అనంతరం ఫిజిక్స్‌లో రిసెర్చ్ చేస్తా. *- శ్రీయశాష్ మోహన్ కల్లూరి*

పేదలకు సేవ చేస్తా

జేఈఈలో 100 పర్సంటైల్ రావడం చాలా సంతోషం. ప్రిపరేషన్ సమయంలో టెన్షన్ పడలేదు. అడ్వాన్స్‌డ్‌లో కూడా మంచి ర్యాంకు సాధించి ఐఐటీ బాంబేలో సీఎస్‌ఈ కోర్సులో చేరతా. పేదల కోసం ఏదో ఒకటి చేయాలన్నది నా లక్ష్యం. ఆ దిశగా రిసెర్చ్ చేస్తా. *- హుండేకర్ విదిత్*

కంపెనీ పెడతా.. సీఈవోనవుతా

నాన్న రైస్‌మిల్ నడుపుతారు. అమ్మ గృహిణి. నా చదువుల కోసమే మా కుటుంబం హైదరాబాద్‌కు మారింది. జేఈఈ కోసం రోజుకు 13 గంటలు చదివాను. ప్రిపరేషన్ సమయంలో ఒత్తిడికి గురైనప్పుడు టేబుల్ టెన్నిస్ ఆడుతూ.. పాటలు వినేవాడిని. ఐఐటీ బాంబేలో సీఎస్‌ఈ కోర్సులో చేరాలన్నది నా లక్ష్యం. కంపెనీ పెట్టి సీఈవో అవుతా. *- వెంకట సాయితేజ మదినేని*

సెల్‌ఫోన్‌కు దూరంగా ఉండి సన్నద్ధమయ్యా



మా కుటుంబం అమీర్‌పేటలో ఉంటుంది. నాన్న సాఫ్ట్‌వేర్ ఇంజినీర్. టీవీ చూడకుండా.. సెల్‌ఫోన్‌కు దూరంగా ఉండి జేఈఈకి ప్రిపేరయ్యా. మొదట నుంచే ఐఐటీలో చేరాలని లక్ష్యంగా పెట్టుకొన్నా. పరీక్షరాసిన తర్వాత 300కు 300 మార్కులొస్తాయని ముందే ఊహించా. అడ్వాన్స్‌డ్‌పై దృష్టిపెట్టడమే నా టార్గెట్. మంచి ర్యాంక్ సాధించి ఐఐటీ బాంబేలో సీఎస్‌ఈ కోర్సులో చేరతా. రోజుకు 10 -12 గంటలు చదివేవాడిని. మా నాన్న ఇచ్చిన టిప్స్.. సహకారం తోడ్పడింది. *—రోహన్‌సాయి పబ్బ*

సివిల్స్ రాసి ఐఏఎస్ అవుతా



నాన్న జైళ్లశాఖలో పని చేస్తారు. తల్లి గృహిణి. 5వ తరగతిలో ఉన్నప్పటి నుంచి ఐఐటీ గురించి పునాదుల పడ్డాయి. ప్రిపరేషన్‌లో భాగంగా అప్పుడప్పుడు టెన్షన్ పడ్డా.. తల్లిదండ్రులు, లెక్చరర్లు స్ఫూర్తి నింపారు. ప్రతిరోజు ఉదయం 6:30 గంటల నుంచి రాత్రి 10:30 గంటల వరకు చదివాను. ప్రతిరోజూ కచ్చితంగా 7 గంటలు నిద్రపోయేవాడిని. ఒత్తిడిని అధిగమించేందుకు ఆదివారం సినిమాలు చూసేవాడిని. ఉన్నత చదువుల అనంతరం సివిల్స్ రాసి.. ఐఏఎస్ అవుతా.. పేదలకు సేవచేస్తా. *- తవ్వ దినేశ్‌రెడ్డి*

ఐఐటీ బాంబేలో చేరతా



జేఈఈ ప్రిపరేషన్ సమయంలో లెక్చరర్స్ గైడెన్స్ ఉపయోగపడింది. 10 - 15 మాక్‌టెస్ట్‌లకు హాజరయ్యా. దీంతో తప్పులు చేయడం తగ్గించుకొన్నా. మానసిక ఒత్తిడిని జయించేందుకు టేబుల్ టెన్నిస్ ఆడేవాడిని. ఐఐటీ బాంబేలో సీఎస్‌ఈ కోర్సులో చేరాలన్నది నా లక్ష్యం *- ఎం అనూప్*

జేఈఈ మెయిన్-1 ఫలితాల్లో 'నారాయణ' రికార్డు!

హైదరాబాద్, ఫిబ్రవరి 13 (నమస్తే తెలంగాణ) : జేఈఈ మెయిన్-1 ఫలితాల్లో నారాయణ విద్యాసంస్థల విద్యార్థులు ఆల్‌టైమ్ రికార్డు సృష్టించారని నారాయణ గ్రూప్ డైరెక్టర్లు డాక్టర్ పీ సింధూర నారాయణ, పీ శరణి నారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తమ విద్యార్థులు ఎం సాయితేజ, షేక్ సూరజ్, ఆర్యన్ ప్రకాశ్, పీ రోహన్ సాయి, హెచ్ విదిత్, ఎం అనూప్ 300 మార్కులకుగాను 300 మార్కులు సాధించి, సత్తా చాటారని వెల్లడించారు. వివిధ సబ్జెక్టుల్లో 154 మంది విద్యార్థులు 100 పర్సంటైల్ సాధించటం ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు. ఆన్‌లైన్ ఎగ్జామ్స్ కోసం ప్రత్యేకంగా రూపుదిద్దిన ఎన్-లెర్న్ యాప్ ద్వారానే ఈ విజయం సాధ్యమైందని వివరించారు.

శ్రీచైతన్యకు అత్యుత్తమ పర్సంటైల్

హైదరాబాద్, ఫిబ్రవరి 13 (నమస్తే తెలంగాణ) : జేఈఈ మెయిన్-1 ఫలితాల్లో శ్రీచైతన్య విద్యాసంస్థలు అత్యుత్తమ పర్సంటైల్‌ను సాధించినట్టు శ్రీచైతన్య విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ సుష్మశ్రీ తెలిపారు. రెండు సబ్జెక్టుల్లో 13 మంది, మ్యాథ్స్‌లో 34 మంది, ఫిజిక్స్‌లో 68 మంది, కెమిస్ట్రీలో 58 మంది విద్యార్థులు 100 పర్సంటైల్ సాధించటం గర్వంగా ఉన్నదని వెల్లడించారు. ఆన్‌లైన్ యాప్, నిరంతరం శ్రమించే టాప్ ఫ్యాకల్టీ వల్లే ఇంతటి ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. ఐఐటీ, ఎన్ఐటీ ప్రవేశాల కోసం దేశవ్యాప్తంగా విద్యార్థులందరీ దృష్టి శ్రీచైతన్యపైనే పడిందని పేర్కొన్నారు.

రెసొనెన్స్ విద్యార్థుల అద్భుత ఫలితాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 13 (నమస్తే తెలంగాణ) : జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (జేఈఈ) మెయిన్ తొలి విడత పరీక్ష ఫలితాల్లో రెసొనెన్స్ జూనియర్ కాలేజీల విద్యార్థులు చరిత్ర సృష్టించారని రెసొనెన్స్ హైదరాబాద్ సెంటర్స్ డైరెక్టర్ పూర్ణచంద్రరావు తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన తమ కాలేజీల విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను, వారి తల్లిదండ్రులను పూర్ణచంద్రరావు ఘనంగా సన్మానించారు.

బీసీ విద్యార్థుల జయకేతనం

హైదరాబాద్, ఫిబ్రవరి 13 (నమస్తే తెలంగాణ) : జేఈఈ మెయిన్-1పరీక్షలో బీసీ ఇంటర్ విద్యార్థులు జయకేతనం ఎగురవేశారు. మొత్తం 98 మంది విద్యార్థులు ప్రతిభ చాటారు. వీరిలో బాలికలు 50 మంది, బాలురు 48 మంది విద్యార్థులు ఉన్నట్టు బీసీ గురుకులాల కార్యదర్శి మల్లయ్య భట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం, మల్లయ్యభట్టు అభినందించారు.

ఎన్టీపీసీలో భారీ సైబర్ మోసం

టెలిగ్రామ్‌లో లింక్ ఓపెన్ చేసి యువకుడి గేమ్

17.80 లక్షలు డిపాజిట్.. తిరిగిరాని డబ్బు

జ్యోతినగర్, ఫిబ్రవరి 13: సైబర్ నేరస్థులు రెచ్చిపోతున్నారు. పెద్దపల్లి జిల్లా ఎన్టీపీసీ పర్మినెంట్ టౌన్‌షిప్‌కు చెందిన ఓ యువకుడికి టెలిగ్రామ్‌లో లింక్ పంపి రూ.17.80 లక్షలు స్వాహా చేశారు. ఈ ఘటన మంగళవారం ఆలస్యంగా వెలుగుచూసింది. ఎన్టీపీసీ పర్మినెంట్ టౌన్‌షిప్‌కు చెందిన అవినాశ్ సెల్‌ఫోన్ టెలిగ్రామ్‌కు గత నెల గుర్తుతెలియని నంబర్ నుంచి లింక్ వచ్చింది. 'కమీషన్ బేస్‌తో ఆన్‌లైన్ ఉద్యోగం ఉంది' అంటూ దాని సారాంశం. లింక్ ఓపెన్ చేసిన అవినాశ్ అందులో పేర్కొన్నట్టుగా రూ.17.80 లక్షలు డిపాజిట్ చేసి వాళ్లు పెట్టిన టాస్క్ ఆడాడు. రెండు మూడు రోజులు ఆడి టాస్క్ కంప్లీట్ చేసినా ఎలాంటి కమీషన్ రాలేదు. కొద్దిరోజులు ఎదురుచూడగా.. అవతలి నుంచి ఎలాంటి రెస్పాన్స్ లేకపోవడంతో సైబర్ మోసమని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

ఆసిఫాబాద్‌లో పత్తి రైతుల రాస్తారోకో

భారీగా నిలిచిపోయిన వాహనాలు

ఆసిఫాబాద్,ఫిబ్రవరి 13 : ఆసిఫాబాద్‌లోని హీన జిన్నింగ్ మిల్ వద్ద జాతీయ రహదారిపై పత్తి రైతులు మంగళవారం రాత్రి ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. పత్తి కొనుగోళ్లు చేపట్టడం లేదంటూ ఆందోళనకు దిగగా, కిలోమీటర్ల మేర రహదారిపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి. రైతులు మాట్లాడుతూ ఉదయం నుంచి ఇక్కడ పడిగాపులు కాస్తున్నామని, టోకెన్‌లు అయిపోయాయని, పత్తి కాంట ఇప్పుడు కాదంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని వారు మండిపడ్డారు. పత్తి కొనుగోళ్లలో జాప్యం చేయడం వల్ల వాహనాలకు అదనంగా కిరాయి కట్టాల్సి వస్తుందని, ఇకనైనా అధికారులు కలగజేసుకొని న్యాయం చేయాలని కోరారు.

గురుకుల ప్రిన్సిపల్ పోస్టులకు తొమ్మిది మంది ఎంపిక

హైదరాబాద్, ఫిబ్రవరి 13 (నమస్తే తెలంగాణ) : గురుకుల ప్రిన్సిపల్ పోస్టుల భర్తీలో భాగంగా కోర్టు కేసుల వల్ల నిలిచిపోయిన 29 (విత్‌హెల్డ్) పోస్టులకు తొమ్మిది మందిని టీఎస్‌పీఎస్సీ ఎంపిక చేసింది. అయితే, ఇంతకాలం హైకోర్టులో ఉన్న 19 రిట్ పిటిషన్లను కొట్టివేయడంతో కమిషన్ ఈ మేరకు మంగళవారం నిర్ణయం తీసుకున్నది. వాస్తవానికి, ఇందుకు సంబంధించిన నియామక నోటిఫికేషన్ 2017లో విడుదలైంది. నాటి నుంచి నియామకాలు కోర్టు వివాదాలలో పడిపోవడంతో ఆలస్యమైనట్టు కమిషన్ అధికారులు తెలిపారు.

సైబర్ వారియర్స్ శిక్షణ పొందిన కానిస్టేబుళ్లు, హెడ్‌కానిస్టేబుళ్లు

సైబర్ వారియర్స్‌కు ముగిసిన శిక్షణ

858 మందికి ప్రత్యేక ట్రైనింగ్ ఇచ్చిన టీఎస్‌సీఎస్‌బీ

హైదరాబాద్, ఫిబ్రవరి 13 (నమస్తే తెలంగాణ): తెలంగాణ స్టేట్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీఎస్‌సీఎస్‌బీ) ఆధ్వర్యంలో 'సైబర్ వారియర్స్' పేరుతో పోలీసులకు ఈ నెల 1 నుంచి నిర్వహించిన ప్రత్యేక శిక్షణ కార్యక్రమం మంగళవారంతో ముగిసింది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 858 మంది కానిస్టేబుళ్లు, హెడ్‌కానిస్టేబుళ్లకు ఈ శిక్షణ ఇచ్చినట్టు టీఎస్‌సీఎస్‌బీ వెల్లడించింది. నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్, 1930 హెల్ప్‌లైన్, అనాలిసిస్ ఆఫ్ సస్పెక్ట్ ఐడెంటిఫయర్స్, సోషల్ మీడియా, ఫైనాన్షియల్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్, యూసేజ్ ఆఫ్ సైకాప్స్ అప్లికేషన్, పీటీ వారెంట్ ఎగ్జిక్యూషన్, సైబర్ సెక్యూరిటీ, రోల్స్ అండ్ రెస్పాన్సిబిలిటీ ఆఫ్ సైబర్ వారియర్స్ తదితర 8 అంశాలపై వారికి శిక్షణ ఇచ్చినట్టు వివరించింది.

గురుకుల ఫలితాల్లో గోప్యత

- క్యాటగిరీ వారీగా కటాఫ్ వెల్లడించని బోర్డు
- ఆగమేఘాల మీద ప్రక్రియ
- ఆందోళనలో అభ్యర్థులు
- బదిలీలు, పదోన్నతులు కల్పించాలని కోరుతున్న ఉద్యోగులు

గురుకులాల్లో పదోన్నతులు, బదిలీలు చేపట్టిన తర్వాతే పోస్టులను భర్తీ చేయాలని కోరుతూ ప్రజాభవన్ వద్ద ధర్నా చేపట్టిన గురుకుల ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల జేఏసీ నేతలు

హైదరాబాద్, ఫిబ్రవరి 13 (నమస్తే తెలంగాణ) : ప్రభుత్వ గురుకులాల్లోని టీచర్లు, లైబ్రేరియన్లు, పీడీ పోస్టుల భర్తీ ప్రక్రియపై అనుమానాలు తలెత్తుతున్నాయి. ఫలితాల ప్రకటనపై అభ్యర్థులు పలు సందేహాలు వ్యక్తంచేస్తున్నారు. రిక్రూట్‌మెంట్‌లో భాగం గా గురుకుల బోర్డు గోప్యతను పాటించడం అభ్యర్థుల్లో ఆందోళన రేకెత్తుతున్నది. క్యాటగిరీల వారీగా కటాఫ్‌లను వెల్లడించకపోవడం..ఆగమేఘాల మీద ప్రక్రియ చేపట్టడంతో అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. దీంతో కొంతమందికి అన్యాయం తలపెడుతున్నారని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. గురుకుల పోస్టుల భర్తీలో భాగంగా ఈ నెల 9 నుంచి 11 వరకు ఆదరా బాదరగా సర్టిఫికెట్ల పరిశీలన చేపట్టారు. ఒక్కరోజు వ్యవధిలోనే ఫలితాలను ప్రకటించారు. ఏ క్యాటగిరీలో ఎంత కటాఫ్.. ఏ ప్రాతిపదికన ఎంపిక చేశారన్న వివరాలను గురుకుల రిక్రూట్‌మెంట్‌బోర్డు వెల్లడించలేదు. కేవలం మెరిట్‌లిస్టులను మాత్రమే ప్రకటించారు. ఇటీవలే గ్రూప్ -4 ఫలితాలను వెల్లడించిన టీఎస్‌పీఎస్సీ మెరిట్‌తోపాటు, రోస్టర్, పరీక్షలో సాధించిన మార్కుల వివరాలను బహిర్గతం చేసింది. ఇదే తరహాలో గురుకుల బోర్డు ప్రకటించకపోవడంతో గందరగోళం నెలకొన్నది. వికలాంగుల కోటాపైనా అభ్యర్థులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

ప్రజాభవన్‌లో బైఠాయించిన జేఏసీ

తమ డిమాండ్లను పట్టించుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం గురుకుల పోస్టులను భర్తీ చేపట్టడాన్ని వ్యతిరేకిస్తూ తెలంగాణ ప్రభుత్వ గురుకుల ఉద్యోగుల, ఉపాధ్యాయ సంఘాల జేఏసీ నేతలు మంగళవారం ప్రజాభవన్‌లో ధర్నా నిర్వహించారు. గురుకుల ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు చేపట్టిన తర్వాతే పోస్టులను భర్తీ చేయాలని జేఏసీ నేతలు మామిడి నారాయణ, గురుకుల ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ప్రభుదాస్, తెలంగాణ గిరిజన గురుకుల టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్ రుషికేశ్ కుమార్ డిమాండ్ చేశారు. పీఆర్టీయూ అనుబంధ గురుకుల ఉపాధ్యాయ సంఘం పీఆర్జీటీయూ నేతలు కూడా బదిలీలు, పదోన్నతులు కల్పించిన తర్వాతే కొత్త నియామకాలు చేపట్టాలని ఇటీవలే ప్రభుత్వాన్ని కోరిన విషయం తెలిసిందే.

అభ్యర్థుల అనుమానాలు

- ఆదివారం అర్ధరాత్రి వరకు గందరగోళంగా జరిగిన సర్టిఫికెట్ వెరిఫికేషన్‌లో వందల సంఖ్యలో అభ్యర్థులుండగా, కేవలం ఒక్కరోజులోనే ఏ ప్రాతిపదికన ఫలితాలు వెల్లడించారు?
- సర్టిఫికెట్ వెరిఫికేషన్‌లో కొంత మంది అభ్యర్థులు సర్టిఫికెట్లు తెచ్చుకోలేదు. వీరికి మాసబ్‌ట్యాంక్‌లోని ట్రైబ్ కార్యాలయంలో సమర్పించాలని గడువిచ్చారు. కానీ తెల్లారక ముందే ఫలితాలు ఎలా ప్రకటించారు?
- దివ్యాంగ అభ్యర్థులకు అసలు మెడికల్ టెస్ట్ జరగలేదు. మెడికల్ ఆఫీసర్ అందుబాటులో లేరు. రెండు రోజుల్లో సమాచారం ఇస్తామన్నారు. ఎలాంటి ఫిజికల్ వెరిఫికేషన్ చేపట్టకుండా ఫలితాలు ఎలా ప్రకటించారు?
- పీజీటీ పోస్టులకు పోటీపడ్డ అభ్యర్థులే జేఎల్, డీఎల్ పోస్టులకు పోటీపడ్డారు. రేపు ఆయా ఫలితాలు విడుదలైతే కొంత మంది వాటికి ఎంపికవుతారు. ఎంపికైన వారు ఈ ఉద్యోగాలను వదిలేస్తారు. మరీ అలాంటప్పుడు ఈ నియామకాలు ఎందుకు.. ? ఇది అతి పెద్ద వైఫల్యం.

నేడు పోలీస్ అభ్యర్థులకు నియామక పత్రాలు

పోలీసు ఉద్యోగాలకు ఎంపికైన వారికి బుధవారం ప్రభుత్వం నియామక పత్రాలను అందజేయనున్నది. హైదరాబాద్ ఎల్బీస్టేడియంలో నిర్వహించే కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి సహా ఇతర మంత్రులు.. పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా నియమితులైన 15 వేలకు పైగా కానిస్టేబుళ్లకు నియామకపత్రాలు అందజేస్తారు.

27 కోట్ల విలువైన డ్రగ్స్ దహనం

డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో నిప్పు • భద్రాద్రి ఎస్పీ రోహిత్‌రాజు వెల్లడి

కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 13: కొత్తగూడెం జిల్లా కేంద్రంలో రూ.27 కోట్ల విలువైన 11 టన్నుల మాదక ద్రవ్యాలను ఎస్పీ, డ్రగ్ డిస్పోజల్ కమిటీ జిల్లా చైర్మన్ బిరుదరాజు రోహిత్‌రాజు పర్యవేక్షణలో మంగళవారం దాహనం చేశారు. జిల్లాలోని 17 పోలీస్‌స్టేషన్ల పరిధిలో కొద్దిరోజుల నుంచి ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు, పోలీసులు వాహన తనిఖీలు చేపట్టి భారీగా మాదక ద్రవ్యాలను పట్టుకున్నారు. కోర్టు ఉత్తర్వులు, ఎస్పీ, డ్రగ్ డిస్పోజల్ కమిటీ జిల్లా చైర్మన్ ఆదేశాల మేరకు హేమచంద్రాపురం జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్ సమీపంలోని నిర్మానుష్య ప్రాంతంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు సిబ్బంది మాదక ద్రవ్యాలను పోలీస్ స్టేషన్ల వారీగా విడదీసి, గ్రేడింగ్ చేసి, తూకం వేశారు. వాటి మొత్తం బరువు 11 టన్నులుగా తేల్చారు. వాటి విలువ సుమారు రూ.27 కోట్లుగా నిర్ధారించారు. అనంతరం వాటిని దహనం చేశారు. ఈ ప్రక్రియను ఓఎస్డీ సాయిమనోహర్, భద్రాచలం ఏఎస్పీ పరితోశ్ పంకజ్, పాల్వంచ డీఎస్పీ ఎన్ వెంకటేశ్, మణుగూరు డీఎస్పీ రాఘవేంద్రరావు పర్యవేక్షించారని ఎస్పీ రోహిత్‌రాజు తెలిపారు.



సెలవు పెట్టి డ్యూటీ చేస్తున్న బెల్లంపల్లిలోని గురుకుల టీచర్

సెలవు పెట్టి విధులు చేపట్టి

బెల్లంపల్లి రూరల్, ఫిబ్రవరి 13 : గురుకులాల్లోని ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురుకుల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు మంగళవారం బెల్లంపల్లిలోని సీవోఈ, బాలికల, కాసిపేట గురుకులాల ఉద్యోగులు మూకుమ్మడిగా సెలవులు పెట్టారు. అయిన ప్పటికీ విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుడదన్న భావనతో విధులకు హాజరై పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాళ్లు ఐనాల సైదులు, సందన రాజస్వరూప, ఊటూరి సంతోష్ మాట్లాడుతూ.. ప్రభుత్వానికి తమ సమస్యలను తెలియజెప్పడంలో భాగంగా మూకుమ్మడిగా సెలవులు పెట్టి, విధులకు హాజరవ్వాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. సమస్యలను సాకుగా చూపి, ఎట్టి పరిస్థితుల్లోనూ విద్యార్థులకు అన్యాయం చేయబోమని పేర్కొన్నారు. గురుకులాల సిబ్బంది సమస్యలపై సానుకూలంగా స్పందించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

మంత్రాల నెపంతో తల్లీకొడుకు హత్య

- పట్టపగలే నడి రోడ్డుపై ఇనుపరాడ్‌తో దాడి
- సంఘటన స్థలంలోనే ఇద్దరి మృతి
- నిందితుడిని పట్టుకొని పోలీసులకు అప్పగించిన స్థానికులు



నిందితుడిని స్తంభానికి కట్టేసిన స్థానికులు





ఆలకుంట సమ్మక్క సమ్మయ్య (ఫైల్)

గూడూరు, ఫిబ్రవరి 13: మంత్రాలు చేస్తున్నారన్న నెపంతో తల్లీకొడుకును ఓ యువకుడు దారుణంగా హత్య చేశాడు. ఈ ఘటన మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రం ప్రధాన సెంటర్‌లో మంగళవారం మధ్యాహ్నం చోటుచేసుకున్నది. మండలంలోని బొల్లేపల్లికి చెందిన ఆలకుంట సమ్మక్క (60), కొమురయ్య దంపతులు, కొడుకు ఆలకుంట సమ్మయ్య (40) మంత్రాలు చేస్తున్నారనే నెపంతో అదే గ్రామానికి చెందిన ఆటోడ్రైవర్ శివరాత్రి కుమారస్వామి వారిపై కక్ష పెంచుకున్నాడు. ఈ విషయమై వారి మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. గతంలోనూ కొమురయ్య, సమ్మయ్యపై కుమారస్వామి దాడి చేసి గాయపర్చాడు. సమ్మయ్య వరంగల్‌లో ఆటో నడుపుకుంటూ జీవిస్తున్నాడు. కుమారస్వామి గూడూరులో ఆటో నడుపుకుంటున్నాడు. కూతురు నిశ్చితార్థం ఉండటంతో సమ్మయ్య కుటుంబంతో కలిసి ఐదు రోజుల క్రితం గ్రామానికి వచ్చాడు. కుమారస్వామి గత శనివారం గూడూరులో సమ్మయ్య ఆటోకు అడ్డు తగిలి 'నాపై మీ కుటుంబం మంత్రాలు చేస్తున్నది' అని మరోసారి దాడి చేసేందుకు యత్నించాడు. దీంతో సమ్మయ్య అదేరోజు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఆదివారం నిశ్చితార్థం అయిపోవడంతో మంగళవారం తమ ఫిర్యాదు గురించి ఆరా తీసేందుకు కుటుంబ సభ్యులతో కలిసి ఆటోలో పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఇంటికి వెళ్తున్నాడు. దీనిని గమనించిన కుమారస్వామి.. గూడూరు అంబేద్కర్ సెంటర్‌లో తన ఆటోతో సమ్మయ్య ఆటోను అడ్డగించాడు. వెంటనే ఇనుప రాడ్‌తో విచక్షణారహితంగా దాడి చేశాడు. ఈ దాడిలో సమ్మయ్య (40), తల్లి ఆలకుంట సమ్మక్క (60) అక్కడికక్కడే మృతి చెందారు. కొమురయ్యకు చెయ్యి విరగగా, సమ్మయ్య భార్య రజిత తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నది. నడిరోడ్డుపై ఇనుప రాడ్‌తో ఉన్మాదిలా హత్య చేసి పారిపోతున్న కుమారస్వామిని.. కొందరు స్థానిక యువకులు పట్టుకుని స్తంభానికి కట్టేసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే ఘటనాస్థలానికి చేరుకున్న సీఐ ఫణీధర్, ఎస్సైలు రాణాప్రతాప్, నగేశ్, దిలీప్, ప్రవళిక హత్య జరిగిన తీరును పరిశీలించారు. గాయపడిన కొమురయ్యను మహబూబాబాద్ దవాఖానకు తరలించారు. భార్య రజిత ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. అనంతరం మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

దక్షిణ మధ్య రైల్వే

ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటన వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

టెండర్ నం. C SG 36 487

తేది: 02/02/2024

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజినల్ సిగ్నల్ & టెలికాం ఇంజినీర్, సికింద్రాబాద్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు 26.02.2024న 15.00 గంటల వరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా దిగువ పనుల కొరకు బహిరంగ టెండర్లు కోరుచున్నారు.

క్ర.సం. 01, టెండరు నం. C_SG_36_487 తేది: 02.02.2024, పని పేరు: SCR/ కనీస ఆవశ్యక వసతులు - ఎనిమిది స్టేషన్లు (BDCR, MABD, MDR, ZN, ZB, PDPL, MCI & YADD) వద్ద 12మీ. ఫుట్ ఓవర్ బ్రిడ్జ్‌లకు సంబంధించి టెలికాం ఎక్స్‌ప్యాన్షన్. **సుమారు విలువ:** రూ. 71,86,604/-, **బిడ్ సెక్యూరిటీ/బయానా:** రూ. 1,43,700/-, **టెండరు బుక్ ధర:** రూ. 0/-

తదుపరి వివరాలకు వెబ్‌సైట్ **www.ireps.gov.in** ను దర్శించండి, బిడ్ సెక్యూరిటీ/బయానాను GCC 2022 ప్రకారం చెల్లించాలి.

* IRSGCC-2022 ప్రకారం, ఇ-టెండరు ఫారాలు టెండరుదారులందరికీ ఉచితంగా జారీ చేయబడును. (Ref: IRGCC 2022 పార్ట్-I, క్లాజ్-3)

సీనియర్ డివిజినల్ సిగ్నల్ & టెలికాం ఇంజినీర్, సికింద్రాబాద్

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ www.ireps.gov.in లేదా http://www.scr.indianrailways.gov.in దర్శించండి.

సంధ్య 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.00,9.15 ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

తారకరామ - కాచిగూడ 11.00,2.00,6.00,9.00 | అర్జున్ - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00

ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 2.30,9.30PM
ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి 9.30,10.10,12.45,3.55,7.05,10.15
ఎఎఎ సినిమాస్ - అమీర్‌పేట్ 10.15,1.20,4.30,7.35,10.40
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 8.00,9.00,11.00,12.00,2.00,5.00,5.20,8.00,11.00
ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.10,1.20,3.00,4.10,7.30,10.00,10.50
జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 9.30,12.40,4.00,7.20,10.40
ఎం.పి.మాల్ - కాచిగూడ 9.30,12.40,4.00,7.20,10.40
సత్యనెక్లెస్ - కవాడిగూడ 9.30 12.50,4.10,6.40,7.30,10.00,10.50
అశోక ఎ/సి - మై.జంక్షన్ 9.30 12.40,4.10,4.40,7.30,10.50
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 10.00,1.10,4.30,7.50,11.00
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.00,1.00,3.40,4.20,7.40,11.00
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.00,1.20,4.00,4.40,7.20,10.40
PVR ఫోరంమాల్ - కూకట్‌పల్లి 9.50,12.05,1.00,2.50,4.20,7.00,7.40,10.20,11.00
PVR గలేరియా - పంజాగుట్ట 10.05 12.05,1.25,4.10,7.00,7.40,11.00
PVR పీవీఆర్ - ఎర్రమంజిల్ 10.00 1.20,3.50,7.10,7.40,10.30,11.00
PVR పీవీఆర్ - మూసారంబాగ్ 10.00 1.20,3.50,4.40,7.10,10.30
రామకృష్ణ 70 - అబిడ్స్ 11.00,2.30,6.00,9.30
వెంకటరమణపద్మావతి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
భ్రమరాంబ - కూకట్‌పల్లి 2.30,9.30PM
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
సాయిరంగ ఎ/సి - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ 70 ఎ/సి - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
జ్యోతి 70 ఎ/సి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
అలంకార్ ఎ/సి - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.30,2.30,6.30,9.30
SVC సంగీత - ఆర్.సి.పురం 11.30,2.30,6.30,9.30
శివశక్తి 70 ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
శ్రీలక్ష్మి కళామందిర్ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30

SVC శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 11.15,6.15PM
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 10.05,1.25,4.05,7.40,11.00
PVR ఐకాన్ ఎ/సి - హైటెక్ సిటీ 10.00,1.10,4.30,7.50,11.00
PVR ATRIUM మాల్ - గచ్చిబౌలి 10.05,1.25,4.10,7.40,11.00
PVR ఎస్2 ఎ/సి - మల్లాపూర్ 10.05,1.25,4.05,7.40,11.00
Cinepolis లులు మాల్ ఎ/సి - కూకట్‌పల్లి 9.45,1.05,4.25,7.45,11.05
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 10.00,1.10,4.25,7.45,11.00
Cinepolis డి.ఎస్.ఎల్ ఎ/సి - ఉప్పల్ 10.10,1.10,4.30,7.50,11.10
Cinepolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి 10.00,1.10,4.30,7.50,11.00
Cinepolis సుధ ఎ/సి - శాలిబండ 10.00,1.15,4.30,7.45,11.05
మిరాజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 10.00,1.15,4.30,7.45,11.00
మిరాజ్ సినిమాస్ - చందానగర్ 10.00,1.15,4.30,7.45,11.00
మిరాజ్ సినిమాస్ - ఐడిపిఎల్ 10.00,1.15,4.30,7.45,11.00
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.00,1.15,4.30,7.45,11.00
లక్ష్మీనరసింహ - మియాపూర్ 10.00,1.15,4.30,7.45,11.00
లక్ష్మీకళ - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
విమల్ ఎ/సి - బాలానగర్ 11.15,2.15,6.15,9.15
తాక్కూరి 70 ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00
వైజయంతి ఎ/సి - నాచారం 11.00,2.00,6.00,9.00
సుష్మ ఎ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
సూపర్ 70 ఎ/సి - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
VLS శ్రీదేవి - చిలకలగూడ 11.30,2.30,6.30,9.30
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
భుజంగ 70 ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
విజేత 70 ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ 70ఎ/సి - ఉప్పల్ 11.15,2.15,6.15,9.15
శ్రీసాయిరామ్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ 11.30,2.30,6.15,9.15
SV సినీప్లెక్స్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

మహాలక్ష్మీ కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00,2.00,6.00,9.00
MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట 10.10,1.00,4.00,7.00,10.30
MOVIETIME స్కైమాల్ - సనత్‌నగర్ 10.10,1.00,4.00,7.00,10.30
ఎఎంఆర్ - మౌలాలి 9.30,10.15,12.15,1.30,3.30 4.45,6.45,8.00,10.00,11.15
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.25,1.30,4.30,7.35,10.45
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.10,1.15,4.20,7.25,10.30
సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.20,1.25,4.30,7.35,10.40
ASIAN ఎం.జె.ఆర్ - నారపల్లి 10.10,1.15,4.20,7.25,10.30
GPR జిపిఆర్ - కూకట్‌పల్లి 10.15,1.20,4.30,7.35,10.45
ASIAN ఏషియన్‌రాధిక - కాప్రా 10.20,1.25,4.30,7.35,10.40
సినీప్లానెట్ - కొంపల్లి 10.20,1.25,4.30,7.35,10.40
విజయలక్ష్మి - ఎల్‌బినగర్ 10.10,1.10,4.20,7.35,10.45
టివోలి - సికింద్రాబాద్ 10.20,1.25,4.30,7.40,10.50
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.15
ASIAN షా కాంప్లెక్స్ ఎ/సి - చింతల్ 11.15,2.30,6.15,9.30
MOVIETIME ప్లాటినమ్ ఎ/సి - గచ్చిబౌలి 11.00,2.00,5.00,8.00,11.00
జెపి ఎ/సి - చందానగర్ 10.10,1.15,4.20,7.25,10.30
సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
వెంకటేశ్వర ఎ/సి - తూప్రాన్ 11.00,2.00,6.00,9.00
ఏషియన్ ముకుంద్ - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
శివరంజని ఎ/సి - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
శ్రీ కృష్ణ ఎ/సి - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
వెంకటసాయి ఎ/సి - కీసర 11.00,2.00,6.00,9.00
మహేశ్వరి ఎ/సి - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00
స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 11.00,2.00,6.00,9.00
వెంకటేశ్వర ఎ/సి - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
MRR సాయిరామ్ - పోచంపల్లి 11.00,2.00,6.00,9.00
శెట్టి సినిమా - చౌదరిగూడ 11.00,2.00,6.00,9.00
యాకుత్‌మహల్ - యాకుత్‌పుర(పాండి) 11.00,2.00,6.00,9.00
GLOBAL CINEMAS LLP